విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 8 పేజీలు

పట్టభద్రుల పోలింగ్ 69.57 శాతం

- ఓటేసిన 2,41,502 మంది ఓటర్లు
- ఉండవల్లిలో ఓటేసిన సీఎం చంద్రబాబు
- పలుచోట్ల ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఓటు
- ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 65.69 శాతం నమోదు
- 78,063 ఓట్లు 51,279 మంది ఓటు హక్కు వినియోగం
- పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ / విజయవాడ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పరిధిలోని మొత్తం ఆరు జిల్లాల్లో ఏర్పాటు చేసిన 483 పోలింగ్ బూత్‌లలో 69.57 శాతం మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా జిల్లాల పరిధిలో మొత్తం 347116 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కాగా వారిలో పోలింగ్ ముగిసే నాటికి పురుషులు 1,48,506 మంది, మహిళలు 92,994 మంది, ట్రాన్స్‌జెండర్స్ ఇద్దరు మొత్తం 2,41,502 మంది పట్టభద్రులు ఓటు వేశారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగింది. ఉదయం 10 గంటల సమయానికి 11.08 శాతంగా పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటలకు 29.97 శాతం, 2 గంటలకు 49.06 శాతంగా నమోదై సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 69.57 శాతంకు చేరుకుంది. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పరిధిలోని జిల్లాల వారీగా పరిశీలిస్తే ఏలూరు 11,801(73.30 శాతం), కృష్ణా 44,125(69.91), ఎన్టీఆర్ 51,279(65.69), గుంటూరు 71,836(66.45), బాపట్ల 18,198 (74.30), పల్నాడు 44,263(77.33 శాతం) ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుంటూరు జిల్లాలోని ఉండవల్లిలోని గాదె రామయ్య-సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ పోలింగ్ బూత్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా తెనాలి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, తుళ్లూరులో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుంటూరు చలమయ్య హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి తదితరులు ఓటు వేశారు. గుంటూరు గుజ్జనగుండ్లలోని -మిగతా 2 లో ...

రాంకో ఆగడాలు

-యథేచ్ఛగా సున్నపురాయి తవ్వకాలు
-ప్రజాభిప్రాయ సేకరణ అంటూ పీసీబి ప్రకటనలు
-మామూళ్లు మత్తులో పర్యావరణ అధికారులు..
-ప్రజల ప్రాణాలతో చెలగాటం...
-కలెక్టర్‌కు లేఖ రాసిన దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: రాంకో సిమెంట్ కంపెనీ సున్నపురాయి నిక్షేపాలను యదేశ్చగా తవ్వకాలు చేపడుతోంది. ఇప్పటికే కార్మాగారం భూమి అంతర్ భాగం వరకు సున్నపురాయి తవ్వకాలు చేపట్టడంతో లోతైన గుంతలు ఏర్పడటంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యకలాపాలు ముందస్తుగా సంబంధిత అధికారులకు తెలిసిన చూసిచూడనట్లు వ్యవహారించడంతో స్ధానిక ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వ అనుమతులతోనే తవ్వకాలు చేపడుతున్న క్రమంలో పర్యావరణ అనుమతులు కోసం అంటూ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని సంబంధిత అధికారులు పత్రికల్లో ప్రకటనలు ఇవ్వటం సరికాదు. ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఈ కార్యక్రమాలతో ప్రజలకు ఎటువంటి న్యాయం జరగదని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌కు ఆయన లేఖ వ్రాశారు.. అనుమతులు పొందిన సర్వే నెంబర్లలలో భూములు, ప్రభుత్వ అటవీ ప్రాంతం జిల్లాలోని జయంతిపురం గ్రామానికి దగ్గరలో ఉంది. దీంతో కంపెనీ చేపట్టిన సున్నపు రాయి తవ్వకాలతో ఏర్పడిన గుంతల మూలంగా -మిగతా 2 లో ...

మంగళగిరి పోలింగ్‌లో బాహాబాహి

రంగంలోకి దిగిన పోలీసులు.. సద్దుమణిగిన ఇరువర్గాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో పట్టబద్రుల ఎన్నికల పోలింగ్ ముగిసింది. చెదురుమొదురు ఘటనలు మినహా దాదాపు ప్రశాంతంగా ముగిసింది. మంగళగిరి మండల, పట్టణ ఓటర్లకు మంగళగిరి పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల, సీకే జూనియర్ కళాశాల, బాలురు హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఎన్నికల నియమావళి పాటించలేదని కూటమి అభ్యర్థి తరుపు వారు -మిగతా 2 లో ...

కోటప్పకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండను రానున్న రోజుల్లో పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినం, కోటప్పకొండ -మిగతా 2 లో ...

వైభవంగా రథోత్సవం

2

విశాలాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

యువతను జాగృతం చేయాలి

వాస్తవికతను ప్రతిబింబించాలని, ఇటీవల కాలంలో వాస్తవికత మరుగున పడుతుందన్నారు. సమకాలీన ఇతి వృత్తాలను ప్రధాన అంశాలుగా తీసుకురావడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రైల్వేశాఖ కార్యదర్శి శాఖమూరి రంగరావు కార్యకలాపాలను ప్రవేశపెట్టారు.

మంగళగిరి పోలింగ్‌లో బాహాబాహి

పీడీఎఫ్ అభ్యర్థి తరుపు వారు ఇరువర్గాలు ఆరోపణలు చేసుకుంటూ బాహ బాహికి దిగారు. అనంతరం ఇరువర్గాలు సద్దుమణిగారు. ఈ సందర్భంగా పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెవిఎస్ లక్ష్మణరావు మంగళగిరిలోని పోలింగ్ కేంద్రం వద్దకు రాగానే మరోసారి వాగ్వాదానికి ఇరువర్గాలు దిగాయి. అయితే కేవిఎస్ లక్ష్మణరావు కుమారుడు, కారు డ్రైవర్ కూటమి అభ్యర్థి అనుచరులు, టీడీపీ నేతల విధానాలను ప్రశ్నించారు. దీంతో మళ్ళీ అక్కడ వాగ్వాదం చేటుచేసుకుని ఇరువర్గాలు బావాబాహికి దిగాయి. పరిస్థితిని గమనించిన ఏఎస్పీ రవికుమార్, సబ్ కలెక్టర్ సంజనా సిన్హా నేరుగా రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎన్నికల నియమావళి ప్రకారం 100 మీటర్లు దూరంలో ఓటర్లు తప్పా అనుమతి లేని వారు ఎవరు ఉండకూడదని, సమీపంలో కౌంటర్లు కూడా ఏర్పాటు చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. అయితే మధ్యాహ్నం కొంత మందకొడిగా సాగిన ఉదయం, సాయంత్రం ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 15920 పట్టభద్రుల ఓట్లకు గాను మంగళగిరి మండలంలో 5517, తాడేపల్లి 4079, దుగ్గిరాల 1691 మొత్తం 11,287 ఓట్లు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

రాంకో ఆగడాలు

పర్యావరణం దెబ్బతినటంతో పాటు ప్రజలకు ముప్పు పొంచి ఉందన్నారు. కంపెనీ తవ్వకాలతో భారీ గుంతలు ఏర్పడుతున్నాయని దీంతో ప్రమాదాలు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే తవ్వకాలు పూర్తయిన స్థలాల్లో మట్టితో కప్పి పర్యావరణాన్ని కాపాడేలా వృక్ష సంపదను పెంపొందించేదుకు కంపెనీ తీసుకుంటున్న చర్యలు ప్రజలకు వివరించాలని కోరారు. కంపెనీ నుంచి మేలులు , తాయిలాలు పొందేవారు మాత్రమే ప్రజాసేకరణలో పాల్గొంటునట్లు తెలుస్తోందని అన్నారు. దీంతో సున్నపురాయి నిల్వల తవ్వకాలతో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం నుంచి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే పరిమితికి మించి తవ్వడంతో భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు నిపుణులు చెబుతున్నారని గుర్తు చేశారు. కంపెనీ చేదుతున్న తవ్వకాల వలన ఎటువంటి చర్యలు తీసుకుంటుందో స్థానికులకు, సామాజిక కార్యకర్తలు, మీడియాతో అధ్యన కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. 28న జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలుపదల చేసి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు తెలియజేసిన తరువాత ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

కోటప్పకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

త్రికోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా రాత్రి లింగోద్భవ సమయంలో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి త్రికోటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ కోటప్పకొండను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, రూప్ వే ఏర్పాటు చేస్తామని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తిరునాళ్ల ఏర్పాట్లను ఘనంగా చేసిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అనువంశిక ధర్మకర్త కొండలరావు బహదూర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ వన్‌టౌన్ కెనాల్‌రోడ్డులో గంగా సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. గురువారం సాయంత్రం మల్లేశ్వరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ దుర్గగుడి అధికారులు, ఆలయ పండితులు వైదిక కమిటీ సభ్యులు ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగిస్తూ పాత శివాలయానికి చేరుకున్నారు. అక్కడ పూజా కార్యక్రమాల అనంతరం కెనాల్‌రోడ్డులోని శ్రీకన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉత్సవమూర్తులను ఉంచారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు రథోత్సవాన్ని ప్రారంభించారు. మహిళల కోలాటం, భేతాళనృత్యాలు, డప్పు కళాకారుల విన్యాసాలు, రథోత్సవంలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి అన్న సత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకటలక్ష్మీ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన రాజేష్, డీసీపీలు గౌతమిషాలి, కృష్ణమూర్తి నాయుడు, ఏడీసీపీలు జి.రామకృష్ణ, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

పట్టభద్రుల పోలింగ్ 69.57 శాతం

మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో కూటమి బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ బలపరిచిన అభ్యర్థి కేవిఎస్ లక్ష్మణరావులు తమ ఓటు వినియోగించుకున్నారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

78,063 ఓట్లు 51,279 మంది ఓటు హక్కు వినియోగం

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని, 65.69 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 78,063 మంది ఓటర్లకు గాను 51,279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినందున ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం దుకాణాలు మూసివేయడం, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం, స్థానికంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం, ప్రత్యేక తక్షణ స్పందన బృందాలు అప్రమత్తంగా ఉండటం.. ఇలాంటి చర్యలన్నీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసేందుకు దోహదం చేసినట్లు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో క్యూ లైన్లు పెద్దగా ఉన్నప్పటికీ అవసరమైన నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి.. ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 3వ తేదీన గుంటూరులో కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. పోలింగ్ సజావుగా జరగడంలో మీడియా కూడా కీలకపాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో కలెక్టర్ విస్తృత పర్యటన

ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా కలెక్టర్ లక్ష్మీశ ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల పరిశీలనలో నిమగ్నమయ్యారు. తొలుత విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలను కొనసాగించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. జగ్గయ్యపేటలోని గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీరుతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. నందిగామతో పాటు జి.కొండూరులోనూ పర్యటించి పోలింగ్ సరళిని నిశితంగా పరిశీలించారు.

కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్:

జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. 112 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్‌కాస్టింగ్‌తో పాటు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ) ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం నుంచి కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం నిరంతర పర్యవేక్షణలో భాగమైంది. కలెక్టర్ లక్ష్మీశ కూడా సీసీసీ నుంచి జిల్లావ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. సహాయ రిటర్నింగ్ అధికారి, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు కంట్రోల్ రూం కార్యకలాపాల్లో భాగస్వాములయ్యారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎన్నికల పోలింగ్ గురువారం ముగిసింది. మొత్తం ఎన్నికల పోలింగ్ శాతం 74 శాతం నమోదైంది. తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లి మండలంలో మొత్తం 5515 పట్టభద్రులు ఓట్లు ఉండగా 4079 ఓట్లు పోలయ్యాయని తెలిపారు.

ఓటేసిన జంగా కృష్ణమూర్తి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం టీడీపీ పొలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ఓటేశారు. దాచేపల్లి ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ సహా గ్రామీణ మండలం అంతటా 1622 మందికి పట్టభద్రుల ఓట్లున్నాయి. అందులో దాదాపు 1500 ఓట్లు పోలయ్యాయి.

కమనీయం స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర-పెదకాకాని : మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారికి రాత్రి 10.30 గంటల నుంచి ఏకాధ ద్రవ్యములతో లింగోద్భవ అభిషేకము నిర్వహించినారు. లింగోద్భవ అభిషేకము, గ్రామోత్సవ సేవలో శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. 12 గంటలకు గజవాహనంపై గ్రామోత్సవము అనంతరము దేవాలయ ప్రాంగణములో ఎదుర్కోలోత్సవము అత్యంత కమనీయముగా వేడుకగా జరిగింది. రాత్రి 2 గంటల నుంచి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణము సుందరముగా వివిధ పుష్పములు, గజమాలలతో అలంకరించి ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో అత్యంత వైభవోపేతంగా శ్రీ స్వామి వారి కళ్యాణము అర్చకస్వాములు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని శ్రీ స్వామి వారి కళ్యాణమును వీక్షించినారు. ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేశారు. కళ్యాణోత్సవము అనంతరము గ్రామోత్సము నిర్వహించారు. భక్తులకు శ్రీస్వామి వారి కళ్యాణ అక్షింతలు, లడ్డు ప్రసాదమును పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

మంగళగిరిలో పోలైన ఓట్ల వివరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని వీటీజేఎం డిగ్రీ కళాశాలలో పోలైన ఓట్ల శాతం 66.89. బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. 276 బూత్‌లు 922 ఓట్లు గాను 592 ఓట్లు, 277 బూత్‌లు 600 ఓట్లు గాను 383 ఓట్లు పోలైనాయి. 277ఏ బూత్‌లో 550 ఓట్లు గాను 378 ఓట్లు పోలైనాయి. 280 బూత్‌లో 744 ఓట్లు గాను 505 ఓట్లు పోలైనాయి. 278 బూత్‌లో 837 ఓట్లు గాను 556 ఓట్లు పోలయ్యాయి. 279 బూత్‌లో 884 ఓట్లు గాను 621 ఓట్లు పోలయ్యాయి. మొత్తం గాను 4537 ఓట్లు గాను 3035 ఓట్లు పోలయ్యాయి.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం : గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ సందర్భంగా, పోలింగ్ ప్రక్రియ ఏ విధముగా చేయుచున్నారో తనిఖీ చేయు నిమిత్తం ఆకస్మికముగా ఫిరంగిపురం మండలం సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో గల పోలింగ్ కేంద్రాలు 203, 204, 205, 206, 206ఏలను తనిఖీ చేశారు. అనంతరం ఓటు వేయుటకు వచ్చిన వారి వద్ద ఓటర్ స్లిప్‌లు, గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు.

మార్చి 11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్

విశాలాంధ్ర-గుంటూరు: యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్‌ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంఐం అన్ టుటూ స్కోర్ తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్ ను అందిస్తుంది. గేమర్లు 6043%ఎమ్2 వేపర్ కూలింగ్ ఛాంబర్, 2000 హెర్ట్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్‌పిఎస్ అనుభవాన్ని పొందుతారు. ఇది 80వాట్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో భారతదేశ స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ ప్లే అద్భుతమైన విజువల్స్‌ను అందించగా, 50 ఎంపీ సోనీ పోర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్‌ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

జీ తెలుగులో ట్రిబుల్ బోనాంజా ఎంటర్‌టైన్‌మెంట్

విశాలాంధ్ర-గుంటూరు: జీ తెలుగు మరో ట్రిపుల్ బొనాంజా ఎంటర్‌టైన్‌మెంట్ తో మార్చి 1 నుంచి 3 వరకు ప్రేక్షకుల ముందుకు రాబోతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా మార్చి 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారమవుతుందన్నారు. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచిందన్నారు. నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ మార్చి 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రసారమవుతుంది. ఈ లాంచ్ ఎపిసోడ్‌కు ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారన్నారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారన్నారు. అలాగే, జీ తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్‌ను మార్చి 3వ తేదీ నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు ప్రసారం చేస్తుందన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అధికారులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి గురువారం గుంటూరు స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 213లో రిటర్నింగ్ ఆఫీసర్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే హైస్కూల్‌లోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 211ఏలో గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, పోలింగ్ స్టేషన్ నెంబర్ 213ఏలో గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మల్లేశ్వర స్వామి రథోత్సవంలో మంత్రి లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళగిరిలోని బ్రహ్మసూత్రం గల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన రథోత్సవంలో మంత్రి ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల శివనామ స్మరణ, అశేష జనసందోహం మధ్య రథాన్ని లాగారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కృష్ణాయపాలెంలో విశ్వేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో...

మంగళగిరిలో వేడుక అనంతరం కృష్ణాయపాలెంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం విశ్వేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. విశ్వేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక కార్య నిర్వాహక అధ్యక్షుడుగా బ్రహ్మేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోరంట్ల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ సభ్యులు కె. బ్రహ్మేశ్వరరావు భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి అన్నం రమేష్ చేతుల మీదుగా బ్రహ్మేశ్వరరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి..సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని టీడీపీ మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పొన్నూరు నియోజకవర్గంలో ముగిసిన పోలింగ్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సాయంత్రం 4 గంటల వరకు పెదకాకాని మండలంలో 72 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే పొన్నూరు పట్టణం, 72శాతం, చేబ్రోలు మండలంలో 68 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

తెనాలిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర-తెనాలి : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం తెనాలిలో ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుంటూరు పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌లు కూడా తెనాలిలో తమ ఓటును వినియోగించుకున్నారు.

శ్రీధర్‌బాబుకు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో ఈడిగా పని చేస్తూ ఇటీవల బదిలీ అయిన అద్దంకి శ్రీధర్ బాబును ఏపీ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెదనందిపాడు విద్యా సంస్థల చైర్మన్ కాళహస్తి సత్యనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా గురువారం సత్కరించారు. పొగాకు బోర్డులో శ్రీధర్‌బాబు కార్యదర్శిగా.. ఈడిగా..ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన హయాంలో పొగాకు రైతులకు మెరుగైన ధరలు లభించాయి. ఉత్తరాఖండ్ క్యాడర్‌కు చెందిన శ్రీధర్‌బాబు డిప్యూటేషన్ పూర్తి కావడంతో ఆయన తిరిగి ఆ రాష్ట్రానికి వెళ్తున్నారు. కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీధర్‌బాబు ఉద్యోగులకు, వ్యాపారులకు, రైతులకు అనుసంధాన కర్తగా వ్యవహరించారని కొనియాడారు. శ్రీధర్‌బాబు సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవా లని ఆయన కోరారు. పెదనందిపాడు తదితర గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంచేవిధంగా అద్దంకి శ్రీధర్‌బాబు కృషి చేసినట్లు కాళహస్తి తెలిపారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వయోపరిమితి దాటిన నిరుద్యోగ అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలని కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ అభ్యర్థి గుమ్మా శ్రీనివాస్ యాదవ్ కోరారు. టార్గెట్ ఐఏఎస్ అకాడమీలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో గుమ్మా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థిగా 11 మ్యానిఫెస్టో అంశాలను ఆవిష్కరించానని, వాటిలో ప్రభుత్వం నుండి సాధించాల్సిన అంశాలను పోరాటం ద్వారా తప్పక సాధిస్తానని, నా పరిధిలో నేను చేయదగిన పనులను తప్పకుండా మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా చేస్తానని గుమ్మా శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

రథోత్సవంలో ఎమ్మెల్యే భాష్యం పూజలు

విశాలాంధ్ర-అమరావతి : శైవక్షేత్రాలలో అగ్రగామికి వెలుగుతున్న అమరావతిలోని మహాశివరాత్రి సందర్భంగా శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కళ్యాణమూర్తులను అమరావతి పురవీధులలో బ్రహ్మరథంపై ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథోత్సవ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయా శాఖ ఉన్నతాధికారులు, ఆలయ ధర్మకర్త, దేవాదాయ ధర్మదాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర

విశాలాంధ్ర-పొన్నూరు : నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటింగ్ శాతం, వసతులు ఏ విధంగా ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట భార్య, కుమార్తె పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మాచర్లలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర-మాచర్ల : ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం పట్టణంలో ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని రింగ్‌రోడ్ సెంటర్ సెయింట్ ఆన్స్ బాలికల పాఠశాలలో 316, 317, 318, 319, 319/ఎ పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ 316లో 678లో ఓట్ల గాను 550, 317లో 586 ఓట్లకు గాను 476, 318లో 735 ఓట్లకు గాను 597, 319లో 650 ఓట్లకు గాను 580, 319/ఎలో 406 ఓట్లకు 348 ఓట్లు పోలవడంతో 84శాతం ఓటింగ్ నమోదైంది.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA. O.P.NO. 41/2024.

BETWEEN

The Kakateeya Mutually Aided Thrift and Credit Co-operative Society Ltd, Rep. by it's General Manager, Kothapeta, Tenali - Petitioner

And

Potharlanka Siva Nagendramma and 2 others - Respondents,

To

Potharlanka Siva Nagendramma, W/o. Potharlanka Subba Rao, R/o. D.No. 21-3-1/1, Ponnur. - R1

పై నెంబరు O.P. లో Respondent No. 1 అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు కోర్టు సమన్లు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 06-03-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై అక్షేపణలు ఉన్నచో తెలుపుకొనవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 06-03-2025
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

CH. SRIDEVI, Advocate
52-4-6, Aruna Towers, Flat No. 306, Near Old Panchayat Office, Gunadala, Vijayawada. Cell No: 9391451446

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

విశాలాంధ్ర-దుర్గి : కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో దుర్గి మండలంలో 79 శాతం పోలింగ్ జరిగినట్లు తహశీల్దార్ ఐ.ఫణీంద్రకుమార్ తెలిపారు. మండలంలో 974 పట్టభద్రుల ఓట్లు ఉండగా 786 ఓట్లుపోలైనట్లు తెలిపారు. గురువారం దుర్గిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 322 పోలింగ్ బూత్‌లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ బూత్ వద్దకు తహశీల్దార్ చేరుకుని ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

పోలింగ్ బూత్‌ను సందర్శించిన ఎస్పీ:

దుర్గిలోని ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌ను గురువారం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ జరుగుతున్న తీరు, పోలీసు బందోబస్తును పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట గురజాల డీఎస్పీ జగదీష్ ఉన్నారు.

తాడికొండలో 68.8 శాతం పోలింగ్

విశాలాంధ్ర-తాడికొండ : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తాడికొండ ఎస్‌వీవీ హైస్కూల్లో గురువారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 68.8 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 2250 మంది ఓటర్లు ఉండగా 1734 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాడికొండలో 201, 201ఏ, 202 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. 202 పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్‌కు టీడీపీ నాయకులకు మధ్య కొద్దిపాటి వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆలపాటి గెలుపు ఖాయం:

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ ఎస్వీవీ హైస్కూల్లో గురువారం ఆమె ఓటు హక్కును

వినియోగించుకున్నారు.

ప్రత్తిపాడులో...

ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రత్తిపాడు మండలంలో 71.5 శాతం, పెదనందిపాడు మండలంలో 66.7 శాతం, కాకుమాను మండలంలో 68.4 శాతం, వట్టిచెరుకూరు మండలంలో 64.39 శాతంగా నమోదు అయ్యాయి. కాకుమాను మండల కేంద్రంలో బూత్ నెంబర్ 260లో పోలింగ్ సరళని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు పరిశీలిం చారు. అనంతరం ఓటర్లకు స్లిప్పులు అందజేశారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో గురువారం ప్రశాంతంగా జరిగింది. స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో 320 నెంబర్ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకు న్నారు. విజయపురిసౌత్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 343 ఓట్లు ఉండగా 273 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 208 మంది, స్త్రీలు 65 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. మొత్తం 80 శాతం ఓటింగ్ నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దుగ్గిరాలలో ...

దుగ్గిరాలలో గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో మండలంలోని 2254 పట్టభద్రుల ఓటర్లకి 3 పోలింగ్ బూత్ లను అధికారులు ఏర్పాటు చేశారు. 286, 287, 288 మూడు పోలింగ్ బూత్ ల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.పోలింగ్ జరుగుతున్న తీరును మధ్యాహ్నం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు. ఎన్నికల ఏఈఆర్ఓ తహసీల్దార్ ఐ. సునీత, ఎంపిడిఓ ఎ. శ్రీనివాసరావు,పోలింగ్ ప్రక్రియని పర్యవేక్షించారు. ఎస్ఐ వెంకట రవి బందోబస్తు నిర్వహించారు. మొత్తం 2254 ఓట్లు గాను, 1691 ఓట్లు పోలవగా 75.02 శాతం ఓట్లు పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

మేడికొండూరులో 70 శాతం

విశాలాంధ్ర-మేడికొండూరు : మేడికొండూరు గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 9 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ స్టేషన్ వద్ద బారులు తీరారు. మేడికొం డూరులోని పోలింగ్ స్టేషన్ 203, 204వ పోలింగ్ బూత్ గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ సందర్శిం చారు. మేడికొండూరు మండలంలో మొత్తం 1741 ఓట్లకు గాను 1222 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో 70 శాతం పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

యడ్లపాడులో 81 శాతం

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో 81.7 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని 1085 మంది పట్టభద్ర ఓటర్లకు గాను 887 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81.7 పోలింగ్ నమోదైంది.

కారంపూడిలో 89 శాతం పోలింగ్

విశాలాంధ్ర-కారంపూడి : స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ పాఠశాలలో పట్టభద్రుల ఎన్నికలలో 89 శాతం పోలింగ్ జరిగింది. గురువారం జరిగిన ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 1054 మంది ఓటర్లు ఉండగా 940 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తుళ్లూరులో 80.99 శాతం పోలింగ్

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని పరిధిలోని తుళ్లూరు జడ్పీ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 80.99 శాతం పోలింగ్ జరిగింది. 198, 199, 200 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొదటి పోలింగ్ బూత్‌లో 961, రెండో పోలింగ్ బూత్‌లో 888, మూడవ పోలింగ్ బూత్‌లో 813 ఓట్లు ఉండగా 2100 మంది ఓట్లు వేశారు. ఓటింగ్ ప్రశాంతంగా ముగిసిందని తహశీల్దార్ సుజాత చెప్పారు. మండలంలోని పెదపరిమి గ్రామానికి చెందిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 200వ పోలింగ్ కేంద్రంలో ఓటువేశారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-ఈపూరు : పాడి రైతులు గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు తప్పకుండా టీకాలు పశువులకు వేయించుకోవా లని ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం పయ్యావుల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలికుంటు వ్యాధి నివా రణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 1 నుంచి 30 వరకు చేపడతా రని, పశువులకు వ్యాధి ప్రబలకుండా టీకాలిచ్చేందుకు ఈపూరు, బొల్లాపల్లి మండలాలలో నెల రోజులు కార్యాచరణ తయారుచేశా మని, మండలానికి ఆరు టీంలు పనిచేస్తాయని, పశువైద్యాధికారి తోపాటుగా పశువైద్య సిబ్బంది బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.

శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : మహాశివరాత్రి సందర్భంగా తాడేపల్లి సీతానగరం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో అంబటి తిరుపతి రావు, అంబటి వెంకటేశ్వరరావు, అంబటి రఘు రాముడు ఆధ్వర్యంలో గురువారం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్(ఏపీఎంఎస్ఐడీసీ) చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మునగపాటి మారుతీరావు, స్టేట్ బోర్డు మెంబర్ మధు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బదే కోమలి, మాజీ మండల అధ్యక్షుడు శివ నాగేంద్రం, సిద్దే రఘుబాబు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, నానాజీ, మల్లి, బీజేపీ పట్టణ అధ్యక్షులు టంకసాల ఈశ్వర్ నాయుడు, కార్యదర్శి వల్లూరు శివ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద 400 మంది పేదవారికి అందరి ఆనందం సామాజిక సేవ గ్రూపు ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అందరి ఆనందం గ్రూప్ ఫౌండర్ సోమేపల్లి వీరాంజనేయ చౌదరి, అన్నపరెడ్డి రత్నం, కాట్రా వెంకటేశ్వర్రావు, చేబ్రోలు శ్రీనివాసరావు, పూర్ణ వీరారావు, స్థానికులు పాల్గొన్నారు.

రెంటచింతలలో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర-రెంటచింతల : పట్టభద్రుల ఎన్నిక గురువారం రెంటచింతలలో ప్రశాంతంగా జరిగింది. వైఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్లో 832 మంది ఓట్లకు గాను 736 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.46 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి బోయపాటి బ్రహ్మరెడ్డి వెల్లడించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి రెండు సార్లు రెంటచింతలకు వచ్చారు. పార్టీ నేతలతో పరిస్థితిని సమీక్షించారు. ఎస్సై శ్రీనివాసరావు, గురజాల ఆర్డీఓ మురళీకృష్ణ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఉదయం మందకొడిగా సాగింది.

మహాశివరాత్రి జాగారం : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ సమీపంలోని విఠంరాజు పల్లి వద్ద అఖండ జ్యోతి ప్రదాత నిత్య అన్నదాత పూజ్యశ్రీ హిమాలయ గురువుల దివ్య ఆశీస్సులతో శాంతి ఆశ్రమం ట్రస్ట్ వినుకొండ వారి ఆధ్వర్యంలో సాయి బృందావనం చిన్న షిరిడి వద్ద గురూజీ స్వహస్తాలతో 36వ మహాశివరాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము మహ అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ. ప్రపంచ శాంతి కోరుతూ 12 ఏళ్ల పాటు జరగనున్న మహా యజ్ఞానికి అభినందనలు తెలుపుతూ తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గురూజీ గత పది సంవత్సరాలుగా వినుకొండ నియోజకవర్గం ఆధ్యాత్మికంగా విశేషమైన పూజలు నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం కళ్యాణంలో పాల్గొని , పూజా కార్యక్రమాలు, పూజ స్వస్తి పుణ్యాహవాచనం, పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూ ర్తులకు విశేషమైన ద్రవ్యములతో అభిషేకములు విశేష అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4:30 నిమిషాలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణానికి ఊరేగింపుగా సారే సమర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దంపతులు మహిళ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు పెండ్యాల వెంకట మోహన్ రావు, కనిగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండ్యాల కాశి, కొప్పురావూరి సుధాకర్, పెండ్యాల పుల్లారావు, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-పెదపారుపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150వ పోలింగ్ బూత్‌లో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని మండల తహశీల్దార్ వై రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసిందని ఆయన అన్నారు. మండలంలో పట్టభద్రుల మొత్తం 823 ఓట్లకు గాను 564 ఓట్లు అనగా 68.4 శాతం పోలయ్యాయని ఆయన అన్నారు. పోలింగ్ మధ్యలో గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రమణ్యం, డి.ఎస్.పి వి. ధీరజ్ వినీల్, పోలింగ్ జరిగే విధానమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్ ఎస్ఎస్ పవన్ కుమార్, ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో రాజాబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో భారీ అన్నదానం

విశాలాంధ్ర-తిరువూరు టౌన్: పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్ శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయం నందు కమిటీ మరియు భక్తులు ఆధ్వర్యంలో గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పట్టణ పరిధిలోని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, బస్టాండ్ సెంటర్ ఆటో కార్మికులు, మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎస్ఐ కెవిజివి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుడు ఎన్నికల ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 1482 మంది పట్టభద్రులు ఉండగా వారు ఓటుని ఉపయోగించుకొనుటకు రెండు బూతులను నిర్వహించారు బూత్ నెంబర్ 27,28లలో ఓట్ల ప్రక్రియను ఏర్పాటు చేశారు. రెండు బూతులలో కలిసి 1482 ఓటర్లకు గాను1035 ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల ఏఈఆర్ఓ, తహశీల్దార్ ప్రభు కుమార్ తెలిపారు. 70 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఎస్ఐ ఉమామహేశ్వరరావు భద్రత బలగాలతో పటిష్టంగా బందోబస్తు ఏర్పాటుతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ డేబైనాలుగు శాతం పోలైనట్లు తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. గురువారం పమిడిముక్కల మండలంలోని పట్టభద్రుల 1287 వుండగా 954 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఓటర్లు కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా
చర్యలు తీసుకున్నారు.

మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికలలో మొవ్వ మండలంలో 1259 మంది ఓటర్లకు పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం నాలుగు గంటలకు 882 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా పోలింగ్ 70.05శాతం నమోదైంది. ప్రశాంత వాతావరణంలో కొనసాగిన ఈ పోలింగ్‌లో ఉదయం మందకోడిగా సాగినా మధ్యాహ్ననికి ఊపందుకొని 167వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసే సమయానికి 743 మంది ఓటర్లకు 537 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 72.27%, 168వ నంబరు పోలింగ్ స్టేషన్లో 516 మంది ఓటర్లకు 345 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 68.86% నమోదయింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక లలో మహిళల కంటే పురుషులే అధిక సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగా పూర్తి కట్టుదిట్టమైన భద్రతల మధ్య ఎన్నికల నిబంధనలతో కొనసాగిన ఈ ఎన్నికల కేంద్రాలను గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ పరిశీలించారు. కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ కే మస్తాన్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ ఎన్నికలకు పి.ఓ.లుగా మొవ్వ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎస్.శ్యామల (167), మండల వ్యవసాయాధికారి కె శివప్రసాద్ (168)లు వ్యవహరించారు. ఎన్నికలలో పోలీస్ సిబ్బంది రెవెన్యూ శాఖ సిబ్బంది పర్యవేక్షించారు

74 శాతం ఓటింగు నమోదు

విశాలాంధ్ర - బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 173 ,174 పోలింగ్ బూత్‌లలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఓటింగు సరళిని రెవిన్యూ, పోలీసు శాఖధికారులు ప్రశంతంగా నిర్వహించారు. బంటుమిల్లి మండలంలో మొత్తం ఎమ్మెల్సీ ఓట్లు 1321 ఉండగా 981 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 627 మంది ,మహిళలు 354 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని,74 శాతం పోలయ్యాయని రెండు పోలింగ్ బుత్‌ల ఎన్నికల అధికారులు పి.విజయకుమారి, ఇ.మధుమోహన రెడ్డి తెలిపారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు ఎమ్మెల్సీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. బందరు డీఎస్పీ సిహెచ్ రాజా, ఇంచార్జ్ తహశీల్దార్ కాగిత పూర్ణ చంద్రరావు ,రెవిన్యూ ఇనస్పెక్టర్ గౌరిశెట్టి శివ శంకర్ ,బంటుమిల్లి ఎస్ ఐ గణేష్ కుమార్ పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశంతంగా నిర్వహించారు.

చిన్నారి వైద్య చికిత్సకు మైత్రీ ఫౌండేషన్ సాయం

విశాలాంధ్ర-మచిలీ పట్నం: స్థానిక చింత గుంటపాలెం ప్రాంతా నికి చెందిన యార్లగడ్డ రియాన్ష్ అనే 13 నెలలు చిన్నారి పుట్టుకతోనే జన్యు లోపం వలన హైపోస్పాడ్యాస్ అనే వ్యాధితో బాధపడుతూ 3 సార్లు ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితిలో ఉండగా తండ్రి కూడా గత సంవత్సరం పాము కాటుతో చనిపోవడంతో ప్రస్తుతం ఇల్లు కూడా గడవక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారు. ఈ పరిస్థితుల్లో స్థానికుల ద్వారా విషయం తెలుసు కున్న మైత్రి ఫౌండేషన్ ప్రతినిధుల బృందం గురువారం ఆ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేలు రూపాయలు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణు కుమార్, కార్యదర్ బి రాధాకృష్ణ మరియు సభ్యులు ఆంజనేయ ప్రసాద్,వక్కంటి రమాదేవి అనిల్,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 72శాతం పోలింగ్

విశాలాంధ్ర-ఎ.కొండూరు: గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ శాతం 72% ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల అధికారి జి. స్వర్ణకుమార్ తెలిపారు. మండలంలో మొత్తం 1277 ఓట్లు ఉండగా 914 ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు. 57వ నెంబర్ పోలింగ్ బూత్ లో 609 ఓట్లు ఉండగా, 445 ఓట్లు నమోదు అయ్యాయని, వాటిలో పురుషుల ఓట్లు 403, మహిళల ఓట్లు 206 ఓట్లు పోలైనట్లు, అలానే 58వ పోలింగ్ బూత్ లో 668 ఓట్లు ఉండగా పురుషుల ఓట్లు 456, మహిళల ఓట్లు 212 ఉండగా మొత్తం 914 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి స్వర్ణ కుమార్ తెలిపారు. కాగా ఎ.కొండూరు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోలేదు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అలానే పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులతో పాటు యుటిఎఫ్, సిపిఎం, నాయకులు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఓటర్లను సమీకరించి పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

డీఐవై హెయిర్ మాస్క్‌తో వేడిని అధిగమించండి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : డీఐవై హెయిర్ మాస్క్‌తో మృదువైన, పోషకమైన జుట్టు సొంతం చేసుకోవడంతోపాటు వేడిని అధిగమించవచ్చని సంస్థ ప్రతినిధులు ప్రకటన తెలిపారు. వేసవికాలం సమీపిస్తుందని ఇది మీ జుట్టును తేమను తీసివేస్తుందన్నారు. ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా హైడ్రేట్‌గా ఉంచడానికి సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరమన్నారు. సులువైన ఇంకా ప్రభావవంతమైన మార్గం కోసం పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుందన్నారు. అలోవెరా, కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుందన్నారు. ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్నితంగా, మృదువుగా చేస్తుందన్నారు. డిఐవై నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెల్‌ను కలపాలన్నారు. వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను పునరుద్ధరించడానికి, జుట్టు నిస్తేజతను నియంత్రించడానికి జుట్టును మృదువుగా, పోషకమైనదిగా చేయడానికి తోడ్పడుతుందన్నారు. మీరు డిఐవై హెయిర్ మాస్క్ తయారు చేయాలని ఎంచుకున్నా లేదా ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నా, అలోవెరా, కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క మంచితనం మీ జుట్టు పోషణతో నిది ఉండేలా వేసవి అంతా నిర్వహించదగినదిగా ఉండేలా చేస్తుందన్నారు. పొడి జుట్టుకు వీడ్కోలు చెప్పి ,మృదువైన, మెరిసే సులువుగా నిర్వహించదగిన జుట్టును మీ సొంతం చేసుకోవచ్చన్నారు.

67.5 శాతం పోలింగ్ నమోదు

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: విస్సన్న పేటలో కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా, ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలవ్యాప్తంగా మొత్తం 1922మంది ఓటర్లు ఉండగా, 1249మంది ఓటు హక్కును వినియోగించు కున్నారని, మొత్తంగా 67.5శాతం పోలింగ్ నమోదం య్యందని అధికారులు ప్రకటించారు. విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్‌బూత్‌లలో జరుగుతున్న పోలింగ్ సరళిని తిరువూరు ఆర్డీవో మాధురి, శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు వేరువేరుగా పరిశీలించారు.

మద్యం విక్రేతలపై కేసులు

విశాలాంధ్ర-విస్సన్నపేట : మద్యం విక్రేతలపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజు అధికారులు ప్రకటించారు. స్థానిక రెడ్డిగూడెం రోడ్డులోని కనకదుర్గ వైన్‌షాపు వద్ద అనుమతి లేని ప్రాంతంలో మద్యం నిల్వ చేసిన విషయాన్ని గుర్తించి పరిశీలించగా, 123 పెట్టెల్లో నిల్వ చేసిన 4,500 మద్యం సీసాలను గుర్తించినట్లు తెలిపారు. మద్యం బెల్టు విక్రయాలు నిర్వహిస్తున్న విస్సన్నపేటకు చెందిన అనుమోలు పాండురంగారావు నుంచి 22మద్యం సీసాలు, పది బీరు సీసాలు, కొండపర్వ గ్రామానికి చెందిన సాంబశివరావు అనే వ్యక్తి నుంచి 23 మద్యం సీసాలు, పది బీరు సీసాలు స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గంపలగూడెం మండలం ఉమ్మడిదేవరపల్లి గ్రామానికి చెందిన బండికోళ్ల రమేష్ అనే వ్యక్తి నుంచి పది తెలంగాణా మద్యం సీసాలు, ఒక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఉయ్యూరులో 71శాతం పోలింగ్

విశాలాంధ్ర- ఉయ్యూరు : కృష్ణ గుంటూరు పట్టభ ద్రుదు నియోజకవర్గం పోలింగ్ గురు వారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయాన్నుంచి ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ ముగిసే సమయానికి 71 శాతం వరకు పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు బూతులకు గాను 2805 ఓటర్లకు గాను 2009 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ అధికారి హెలా షారోన్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు పటిష్టమైన ఏర్పాటు చేయగా కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర,-వీరులపాడు: వీరులపాడు మండలంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వీర్ల పాడు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో మొత్తం 1629 ఓట్లకు గాను 1058 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు.

విశాలాంధ్ర

సమతుల్య ఆహారంపై శిక్షణ

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల వారు వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల, ఘంటశాలలో సమతుల్య ఆహారంపై శిక్షణ నిర్వహించారు. కె.వి.కె సమన్వయ కర్త డా. డి. సుధారాణి సమతుల్య ఆహారం యొక్క ప్రాధాన్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి వివిధ ఆహార సమూహాలు, ఆహార పిరమిడ్, బాడీ మాస్ ఇండెక్స్, కౌమారదశలో ఉన్నవారికి పోషకాహార అవసరాలు, జాతీయ పోషకాహార సంస్థ, హైదరాబాద్ సిఫార్సు చేసిన రోజు వారి ఆహారం కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ మొదలైనవి లభించే ఆహార వనరులు మరియు తగినంత కేలరీలు, ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సస్య రక్షణ శాస్త్రవేత్త డా.కె. రేవతి, అగ్రికల్చర్ పాలటెక్నిక్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్ అండ్ ఎస్ బాషి హలీమ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ఉపవాసాలు చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం హలీం స్టాల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని హైకోర్టు న్యాయవాది ఎమ్.వి. రాజారామ్ అన్నారు. గురువారం సాయంత్రం విజయవాడ పంజా సెంటర్లో రంజాన్ మాసం సందర్భంగా షేక్ బాషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెడ్ అండ్ ఎస్ బాషి హలీమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సర్వ మానవ సౌభ్రాతత్వంగా మానవాళి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యక్షంగా 200 కుటుంబాలు హలీం స్టాళ్లు ద్వారా జీవనోపాధి పొందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా జెడ్ అండ్ ఎస్ హలీమ్ స్టాల్ నిర్వాహకులు షేక్ భాషి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అత్యంత నాణ్యమైన హలీం, హలీం అనుబంధ ఆహార పదార్థాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హలీమ్ అండ్ ఫాలుదా స్టాల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్ డి .అన్వర్,కార్యదర్శి అబ్దుల్ సల్మాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ సలీమ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో 69.96 శాతం పోలింగ్

విశాలాంధ్ర - చల్లపల్లి: ఎమ్మె ల్సీ ఎన్నికలకు గురువారం జరిగిన పోలింగ్ చల్లపల్లి మండలంలో 69.96 శాతం నమోదైంది. చల్లపల్లి రాజా కళాశాలలో 189, 190 పోలింగ్ బూత్లలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 2024 మంది ఓటర్లకు గాను 1416 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1130 మందికి 798 మంది, స్త్రీలు 894 మందికి 618 మంది ఓట్లు వేశారు. ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాస్ లు పోలింగ్ అధికారులుగా వ్యవహరించగా, ఇన్చార్జి డీటీ జి.శ్రీలత, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, సీఐ జి.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యంలు ఎన్నికలను పర్యవేక్షించారు. అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఘంటసాల : డ్వాక్రా మహిళలకు యూనియన్ బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ రీజనల్ హెడ్ కె.వెంకట్రావు అన్నారు. ఘంటసాల వెలుగు కార్యాలయంలో ఘంటసాల, చల్లపల్లి మండలాలకు చెందిన డ్వాక్రా మహిళలకు మెగా ఎస్.హెచ్.జి. మేళా, రుణ అవగాహన సదస్సు ఘంటసాల యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎన్.లోవరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. రీజనల్ హెడ్ వెంకట్రావు, డిప్యూటీ రీజనల్ హెడ్ విఆర్ఎం తాతాజీ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ డ్వాక్రా మహిళలకు అందిస్తున్న రుణ సదుపాయాలపై వారికి అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంకులను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు వారు ఎంచుకున్న రంగాల్లో ఎదగాలన్నారు. అనంతరం పలు గ్రూపులకు రుణ మంజూరు పత్రాలను గ్రూపు లీడర్లకు అందించారు. రీజనల్ హెడ్ వెంకట్రావు, డిప్యూటీ హెడ్ తాతాజీ, ఎపిఎమ్ శ్రీనివాసరావు, సమాఖ్య ప్రెసిడెంట్ పార్వతిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ముందుగా ఘంటసాల వెలుగు కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ తరుపున అందించిన వాటర్ డిస్పెన్సర్‌ను ప్రారంభించారు. రీజినల్ ఆఫీస్ అధికారులు చంద్రశేఖర్, కార్తీక్, చల్లపల్లి, కొడాలి, శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్లు వెంకట్రావు, రవివర్మ, హరీష్, చల్లపల్లి, ఘంట సాల ఎపిఎంలు కె.శ్రీనివాసరావు, పాండు రంగ ప్రసాద్, ఘంటసాల వెలుగు సిసిలు ఝాన్సీ రాణి, వెంకట నరసమ్మ, నాగేశ్వరమ్మ, చల్లపల్లి సీసీ నిర్మల, ఎమ్ఎస్ ప్రెసిడెంట్ పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు క్యాన్సర్లు.. ఒక విజయ గాథ!

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): లించ్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న రోగిలో మూడు మెటాక్రోనస్ క్యాన్సర్లకు సంబంధించిన అరుదైన, సంక్లిష్టమైన కేసుకు మంగళగిరి అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయవంతంగా చికిత్స చేసింది. రోగి మొదట రొమ్ము క్యాన్సర్ బారినపడగా, చికిత్సలో భాగంగా ఆమె శస్త్రచికిత్స చేయించుకున్నారు. తరువాత సహాయక చికిత్సలలో భాగంగా కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయించుకున్నారు. 2019లో, సాధారణ పరీక్షలలో భాగంగా ఆమెకు నాలుక క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కణితిని తొలగించడానికి ఆమెకు శస్త్రచికిత్స జరిగింది, తరువాత తదుపరి చికిత్స కోసం కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయబడ్డాయి. ఆమెకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించగా, 2024లో ఎడమ పెద్దప్రేగులో కణితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. తదుపరి పరీక్షలలో ఎడమ పెద్దప్రేగు దిగువ భాగంలో కూడా పెద్దప్రేగు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించబడింది. పెద్దప్రేగు యొక్క ప్రభావిత భాగాన్ని తొలగించడానికి ఆమెకు విజయవంతంగా శస్త్రచికిత్సతో చికిత్స అందించబడింది. ఆ తర్వాత క్యాన్సర్ తిరిగి రాకుండా నిరోధించడానికి కీమోథెరపీని అందించారు. సమగ్రమైన, బహుళ విభాగ చికిత్సా విధానానికి డాక్టర్ ఎన్. సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ మణికుమార్ ఎస్, డాక్టర్ ఇషాంత్ ఐ నాయకత్వం వహించారు. ఒకే రోగిలో మూడు మెటాక్రోనస్ క్యాన్సర్లను దృష్టిలో ఉంచుకుని చేసిన జన్యు నిర్ధారణ పరీక్షల ద్వారా రోగికి లించ్ సిండ్రోమ్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ చికిత్స తమ ఆంకాలజీ బృందం యొక్క అధునాతన సామర్థ్యాలను, ఆధునిక క్యాన్సర్ చికిత్సలో జన్యుపరమైన పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని సిటీఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది పేర్కొన్నారు.

హోమ్ లిఫ్ట్ బ్రాండ్ ఎలైట్ ఎలివేటర్స్ పోర్ట్‌ఫోలియో విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రీమియం హోమ్ లిఫ్ట్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఎలైట్ ఎలివేటర్స్, తమ అత్యాధునిక ఎలైట్ ఎక్స్300, ఎక్స్300 ప్లస్ హోమ్ లిఫ్ట్‌లను విడుదల చేయటం ద్వారా సాహసోపేతమైన రీతిలో అడుగు ముందుకు వేస్తోంది. దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోకు ఈ వినూత్న జోడింపులు ఆధునిక గృహ చలనశీలతలో కొత్త యుగాన్ని సూచిస్తాయి. లగ్జరీ, అధునాతన సాంకేతికత, పర్యావరణ పరిరక్షణను మిళితం చేస్తాయి. 2025 నాటికి యుఎస్ఏ, కెనడా వంటి కొత్త భౌగోళిక ప్రాంతాలలో తమ మార్కెట్ ఉనికిని, కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలతో, కంపెనీ హోమ్ లిఫ్ట్ అను భవాన్ని పునర్నిర్వచించనుంది. అదే సమయంలో దాని వృద్ధి ప్రయాణంలో కొత్త మైలురాళ్లను చేరుకుంటుందని ఎలైట్ ఎలివేటర్స్ ఎండి, సీఈఓ విమల్ బాబు తెలిపారు.

11న ఐక్యూ నియో 10ఆర్ లాంచ్

విశాలాంధ్ర-విజయవాడ: యువ యూజర్లు, గేమర్లు, టెక్ ఔత్సాహికుల కోసం రూపొందించిన ఐక్యూ నియో 10ఆర్‌ను మార్చి 11న విడుదల చేయనుంది. స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేసే ఈ ఫోన్ 1.7ఎంఐం అన్ టుటూ స్కోర్ తో టాప్ టైర్ పెర్ఫార్మెన్స్ ను అందిస్తుంది. గేమర్లు 6043 వేపర్ కూలింగ్ ఛాంబర్, 2000 హెర్ట్జ్ తక్షణ టచ్ శాంప్లింగ్ సహాయంతో 5 గంటల వరకు స్థిరమైన 90 ఎఫ్‌పిఎస్ అనుభవాన్ని పొందుతారు. ఇది 80వాట్ ఫ్లాష్ ఛార్జింగ్‌తో భారతదేశ స్లిమ్ 6400 ఎమ్ఏహెచ్ బ్యాటరీ (7.98 మిమీ) కలిగి ఉంది. 1.5కే అమోఎల్ఈడీ డిస్ప్లే అద్భుతమైన విజువల్స్‌ను అందించగా, 50 ఎంపీ సోనీ పోర్ట్రెయిట్ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ షాట్స్‌ను క్యాప్చర్ చేస్తాయి. రేజింగ్ బ్లూ, మూన్ నైట్ టైటానియం రంగుల్లో లభించే ఐక్యూ నియో 10ఆర్ హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్లను పునర్నిర్వచించింది.

దువ్వాడ నోరు అదుపులో పెట్టుకో..

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పవన్ కళ్యాణ్ ని విమర్శించేంత స్థాయా నీది? నెలకు రూ. 50 కోట్ల ముడుపులను దమ్ముంటే నిరూపించు అంటూ జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను చాలెంజ్ చేసారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై, కూటమి ప్రభుత్వంపై దువ్వాడ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం తన నివాసంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేశ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దువ్వాడ శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలపై దుమ్మెత్తిపోశారు. పవన్ కళ్యాణ్ కి నెల నెలా రూ. యభై కోట్లు ముడుపుల రూపంలో వస్తున్నాయంటూ శ్రీనివాస్ చేసిన వ్యాఖలను తీవ్రంగా ఖండించ్చారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లడితే సహించబోమని చెప్పారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే జన సైనికులు, వీరమహిళలు దువ్వాడను శ్రీకాకుళం సముద్రంలో కలిపేస్తారని హెచ్చరించారు. దువ్వాడ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయా నీది? అంటూ ప్రశ్నించారు. ఆయన మీద నమ్మకంతో ప్రజలు జనసేన పార్టీని ఆదరించి 21కి 21 సీట్లు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ అందిస్తుందని ఉదయభాను స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేశ్ మాట్లాడుతూ దువ్వాడ శ్రీనివాస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. యూట్యూబ్ లో రీల్స్ చేసుకునేవాడివి నీకెందుకు రాజకీయాలంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదని తెలిసి కూడా హడావిడి చేస్తున్న దువ్వాడకు ఎమ్మెల్సీ ఇచ్చిన దరిద్రపు ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. మరోసారి పవన్ కళ్యాణ్ పై, కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలితే రోడ్డు మీద కూడా తిరగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ కొలగాని రాము, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, ఏపీ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఈమని కిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ అవకాశాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ : ఫుడ్ ప్రెసె సింగ్ టెక్నాలజీ అండ్ అవకాశాలపై ఏపీ ఎంఎస్ఎంఇ అసోసియేషన్ & బెస్ట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో అవగా హన సదస్సును నిర్వహించనున్నట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాయన వెంకటరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శేషసాయి తెలిపారు. గురువారం విజయవాడ ఆటోనగర్‌లోని ఎంఎస్ ఎంఇ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీ పేరుతో ఫుడ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఉత్పత్తు లను రాష్ట్రంలోనే కాక విదేశాలకు ఎగుమతులు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఉన్నారని ఔత్సాహిక పారిశ్రామిక వేతలకు కూడా మంచి అవకాశం అని అన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధం చిన దాదాపు 300 రకాల అత్యధునా తన మిషనరీస్‌లను తమ సంస్థ అందు బాటులోకి తీసుకు వచ్చిందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో అవకాశాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేతలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ రాకాలలై టెక్నాలజీలపై అవగాన కల్పిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా బ్యాంకర్లు కూడ పాల్గొంటారని తెలి పారు. 5 లక్షల నుండి 50 కోట్ల వరకు ధరల్లో ఉంటాయని అన్నారు. బ్యాంక ర్లు రుణాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన ఔత్సాహిక పారిశ్రామికవేతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎపిఎంఎస్ఎంఇ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాయిన వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నార చంద్ర టబాబు నాయుడు రాష్ట్రాన్ని పారిశ్రా టమికంగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ తీసుకువచ్చారని అన్నారు.అందులో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ పై అనేక ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ ఆపర్చున్యూటిస్ ను అంది పుచ్చుకునేందుకు సెమినర్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సెమినర్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) ప్రారంభిస్తారని ఈ కార్యక్రమంలో ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుండి పొట్లూరి భాస్కర్ రావు,ఏపి ఫుడ్ ప్రాసెస్ డవలప్మెంట్ సొసైటి సిఇఓ,జి. సుదర్శన్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏపీ ఎం ఎస్ ఎం తదితరులు పాల్గొని ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ పై అవగాహన కల్పిస్తారని అన్నారు బ్యాంకర్లు కూడ పాల్గొంటారని అన్నారు.మహిళలకు స్టార్టప్ లోన్సు 10లక్షల వరకు అవకాశం ఉందన్నారు.ఈ సదస్సు ఉద్దేశం ఎక్కువ మందికి చేరేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఎస్ఎంఇ ఐఎ అధ్యక్షులు దుర్గా ప్రసాద్,ఎం స్ రామచంద్ర రావు జనరల్ సెక్రటరీ, జి.సాంబశివరావు ఎగ్జిక్యూటివ్ కమిటీ నంబర్ పి.శ్రీ రామ్ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ నంబర్, జెఆర్డీ టాటా ఐలా చైర్మన్ టి.వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై మహిళ మృతదేహం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కె.ప్రసాద్ గురువారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ముస్తాబాద్- గుణదల మెయిన్ రైల్వేట్రాక్ పై దాదాపు 35 నుండి 40 సం.ల వయస్సు ఉన్న మహిళ మృతి ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఘటనాస్థలం వద్దకు వెళ్ళి పరిశీలించగా మృతురాలు ఎత్తు 5.2 తో చామన ఛాయ రంగు కలిగి ఉంది. శరీరంపై చిరిగిపోయిన గులాబీ రంగు నైటీ, లంగా మాత్రమే వేసుకుంది.ఒక చెయ్యి పూర్తిగా తెగిపోయ్యి నడుమ కింద బాగం బలమైన గాయం తగలడటంతో మృతి చెందినట్లు ఉంది.రైలు నుండి జారీ గాని, రైల్వేట్రాక్ దాటుతుండగా గాని మృతి చెంది ఉండవచ్చు అనే అనుమానం కలుగు తుందన్నారు. అంతకు మించి వివరాలు,ఆధారాలు లభ్యంకాలేదు. అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరికైనా వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని 0866-2768630,9440627544లో సంప్రదించాలని కోరారు.

శ్రీ సోమేశ్వరస్వామి కళ్యాణం

విశాలాంధ్ర - చల్లపల్లి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని శ్రీదుర్గా పార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు భమిడిపాటి బాలసుబ్రహ్మణ్యశర్మ, సాయిలు స్వామి..అమ్మవార్ల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు.

మండలంలో 73శాతం ఓటింగ్

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటింగ్లో 73.07 శాతం పోలైనట్లు తెలియజేశారు. కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా మొత్తం 1797 ఓట్లు ఉండగా వాటిలో 1326 ఓట్లను వేశారు. ఏర్పాటు చేసిన మూడు భూతలలో పోలింగ్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. వీటిపై శాంతిభద్రతలను పరిశీలించేందుకు డిసిపి కెఎమ్ మహేశ్వర రాజు, గ్రామీణ సిఐ డి.జవాన్ ఎన్నికల సరళిని పరిశీలించారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడండి: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వివిధ శాఖాధికారులను ఆదేశించారు. జక్కంపూడి ప్రాంతంలో రోడ్లు, త్రాగునీరు, డ్రెయిన్లు కమిషనర్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కడ నివసిస్తున్న ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలని, వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా చిన్న చిన్న రిపేర్లను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, కాలుష్యం తగ్గించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటాలన్నారు. వీధి దీపాలకు మరమ్మతులు లేకుండా ఉండాలని, డ్రెయినేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రపర్చాలని, కమ్యూనిటీ హాల్‌లోని మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, వ్యర్థాలను, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పారిశుధ్యంలో ఏవిధమైన లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏఎంవోహెచ్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్ఈలు, ఈఈ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన నేతలు

విశాలాంధ్ర - చల్లపల్లి: ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో చల్లపల్లిలో పోలింగ్ సరళిని నేతలు పరిశీలించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులు చల్లపల్లి వచ్చి కూటమి నేతలతో మాట్లాడారు. కళాశాలకు ఇరువైపులా ఏర్పాటుచేసిన శిబిరాల వద్దకు వెళ్లి నేతలతో మాట్లాడారు. పోలింగ్ ఏవిధంగా జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలింగ్ సరళిపై కూటమి నాయకులతో ఆలపాటి చర్చ

విశాలాంధ్ర-పెడన: కృష్ణా గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ గురువారం పట్టణంలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని బట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లోని రెండు బూత్ లలో ఈ పోలింగ్ నిర్వహించారు. పెడన పట్టణం పెడన రూరల్ మండలంలో కలిపి మొత్తం 1389 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 1127 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 171వ బూతులో 745 మందికి గాను 612 మంది ఓట్లు వేయగా 82.14% 172వ బూతులో 644 మందికి గాను 515 మంది 79.96% శాతంతో పోలింగ్ నమోదు అయింది. కాగా ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి. రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణలు పట్టణానికి విచ్చేసి పోలింగ్‌ను పరిశీలించారు. పోలింగ్ పై కూటమి నాయకులు బొడ్డు వేణుగోపాలరావు, యక్కల.శ్యామలయ్య, వాహెబ్ ఖాన్, శలపాటి ప్రసాద్, అర్జ వెంకట్ నగేష్, సీరం ప్రసాద్, మట్టా.శివ పావని, వరుదు రామకృష్ణలతో చర్చించారు. సీఐ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మండలంలో 8452 మందికి పెన్షన్లు

విశాలాంధ్ర-కూచిపూడి: మార్చి1న (శనివారం) మొవ్వ మండలం లో గల 16 సచివాలయాలలో (21 గ్రామ పంచాయతీలు) 8452 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి సన్నాహాలు చేపట్టారు. దీనికోసం 3,61,05,000 రూపాయలను ఆయా బ్యాంకులకు జమ చేయగా శుక్రవారం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ఆ సొమ్మును డ్రా చేసి పంపిణీ సిబ్బందికి అందిస్తారని అధికారులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో అవురుపూడి సచివాలయానికి 398, అయ్యంకికి 496, భట్ల పెనుమర్రుకు522, చినముత్తేవికి 344, కాజ-1 కు 672, కాజ-2 కు 558 పెన్షన్లువిడుదలలైనాయి.

ఎమ్మెల్సీ ప్రజలకు నిజాలు చెప్పాలి: తొర్లికొండ

విశాలాంధ్ర-నందిగామ: మీరు అధికారంలో ఉన్నప్పుడు మీరు చేస్తున్న నిరం కుశ పాలన ఎదుర్కోలేని పరిస్థితుల్లో ప్రజలు కళ్ళు మూసుకొని ఎన్నికల రూపంలో మీకు తగిన బుద్ధి చెప్పిన ఎటువంటి మార్పు రాకపోవటం నందిగామ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దురదృష్టకరంగా మేము భావిస్తున్నామని భారతీయ జనతా పార్టీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారా మయ్య అన్నారు గురువారం పట్టభద్రుల ఎన్నికల పరిశీలన కొరకు నందిగామ కు వచ్చిన ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆయన శాఖలో ఉన్న 100 పడకల హాస్పిటల్ నిర్మాణం త్వరలో జరుగుతుందని ప్రజలందరూ ఆమోదంతో నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలు కోడ్ అనంతరం చేపడతామని చెప్పటం మీకు హాస్యాస్పదంగా ఉందా అని ప్రశ్నించారు. నందిగామ లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మీరు స్థలం సేకరించి ఉంటే ఎందుకు రిజిస్ట్రేషన్ చేయకుండానే శిలా ఫలకాలు వేసి శంకుస్థాపన చేశారు నందిగామ ప్రజలకు తెలపాలని అన్నారు ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన అందుబాటులో ఉండే ప్రస్తుత ప్రభుత్వ వైద్యశాల స్థలంలో అన్ని హంగులతో హాస్పటల్ నిర్మాణాన్ని చేపడితే మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి అని ప్రశ్నించారు. విజయవాడ ఎన్టీఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులో ఎన్ని ఫ్లోర్ లలో ఉన్నాయో మీకు తెలియదా మీకు పేర్లు మార్చుకోవటమే తెలుసా అని ఎద్దేవా చేశారు. శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆరోగ్య శాఖ మంత్రితో అనేకమార్లు భేటీ అయి ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకురావడంతో నందిగామలో 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి అడుగులు చకచకా పడ్డాయని ప్రత్యేకంగా మనం ప్రజలకు చెప్పవలసిన పనిలేదని అన్నారు.

ప్రకటన

నా క్లయింట్స్ అయిన **(1) శ్రీమతి వేగుళ్ళ ఫణికుమారి, W/o. లేటు సత్యనారాయణ గారు** నివాసము అమలాపురం, **(2) శ్రీమతి పొత్తూరు మాధురి, W/o. సత్యనారాయణగారు** నివాసము సూర్యారావుపేట, విజయవాడ-2 వారల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్సు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థి **ప్లాటు నెం. 33, 34 మరియు 65ర్లు దాఖలా** ది ఎండోమెంట్స్ డిపార్టుమెంటు ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌గా **రిజిష్టరు నెం.జి 2709రు** విజయవాడగా రిజిష్టరు కాబడిన సొసైటీలోని మెంబర్ల నుండి **శ్రీమతి రొండా కల్యాణి, W/o. లేటు పోలిరెడ్డిగారు మరియు రొండా శ్రీనివాసరెడ్డి గారికి తల్లిగారు అయిన శ్రీమతి కల్యాణి గారు వారి జీవిత కాలములో ది. 31-08-2000వ సం॥లో మూడు దస్తావేజు నెం. 3399, 3700, 3701**రుల ద్వారా కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రయం పొందిన దరిమిలా సదరాస్థి యొక్క సర్వే నెం. **350/2**రుగా సబ్ డివిజన్ కాబడిన స్థిరాస్థి యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజులతో సహా ఆమె స్వాధీనపరచుకొని ఆమె అనుభవించుచూ ఆమె జీవితకాలములో **ది. 16-10-2012**వ తేదీన రిజిష్టరు వీలునామా **నెం. 309/2012**రుగా మంచి వ్యక్తతతోను, తెలివితేటలతోను ఉండి సదరు వీలునామాను కంకిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో వ్రాయించి రిజిస్ట్రేషన్ చేయించియున్నారు.

దరిమిలా సదరు రొండా కల్యాణిగారు సదరు వీలునామానే తనయొక్క ఆఖరి వీలునామాగా ఉంచి ఎటువంటి మార్పులు లేదా రద్దుపరచకుండా **ది. 2-11-2017**వ తేదీన పరమపదించియున్నారు.

సదరు వీలునామా రీత్యా **శ్రీమతి రొండా కల్యాణి గారి రెండవ కుమారుడైన రొండా శ్రీనివాసరెడ్డి, S/o.** పోలిరెడ్డి, నివాసము శ్రీరామ్ గార్డెన్స్, ఫ్లాట్ నెం.జి.జి. బ్లాక్ బీ, జీడిమెట్ల, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ-500067, సెల్ నెం. **9966380444** వారు స్వాధీనపరచుకొని పూర్తి హక్కు భుక్తములతో అనుభవించుచూ సదరాస్థిని వారు విక్రయించుటకు బేరము పెట్టగా, నా క్లయింట్సు సదరాస్థిని క్రయం పొందుటకు సిద్ధపడియున్నారు. విక్రయదారు అయిన రొండా **శ్రీనివాసరెడ్డిగారు** సదరాస్థికి సంబంధించిన లింకు **దస్తావేజు నెంబర్లు 931/1994, 1018/1994 మరియు 1017/1994**గల బ్యాగు కనిపించకుండా పోయినందున వారు **ది.20-1-2025**వ తేదీన పటమట పోలీసు, విజయవాడ వారికి రిపోర్టు చేయగా వారు దర్యాప్తు చేసి **ది. 27-1-2025**వ తేదీన "Not Traced" సర్టిఫికెట్ ఇచ్చియున్నారు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరుగల ప్లాట్లకు సంబంధించి ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, క్లయిములు, దావాలు, మనోవర్తి హక్కులు, బాకీలు వగైరా చట్టప్రకారము చెల్లదగు క్లైయిములు ఉన్న యెడల ఈ క్రింది చిరునామాకు తమతమ క్లయిములకు సంబంధించిన ఋజువులతో సహా వ్రాత పూర్వకముగా **7** రోజులలోగా తెలియపరచవలెను. లేనిచో నా క్లయింట్సు సదరాస్థిని నిర్వివాదమైన ఆస్థిగా భావించి క్రయం పొందుదురు. దరిమిలా వచ్చు క్లయిమ్‌లు వగైరాలు నా క్లయింట్సును ఏ విధముగాను బైండ్ చేయజాలవనియు చట్టప్రకారము చెల్లవనియు ఇందుమూలాగా తెలిపరచటమైనది.

అయినంపూడి వెంకటేశ్వరరావు, న్యాయవాది
డోర్ నెం. 29-27-66,
సూర్యారావుపేట, విజయవాడ-2.
విజయవాడ, తేది : 28-2-2025

ప్రజామోదంతోనే హాస్పిటల్ నిర్మాణం చేయాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-నందిగామ : వైసీపీ నందిగామకు ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్ని కూటమి ప్రభుత్వమే చేస్తున్నట్లుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గానికి గత వైఎస్సార్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కానీ నిన్న మొన్న వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని తామే చేస్తున్నట్లు ప్రగల్భాలు పలకటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు కేంద్రీయ విశ్వవిద్యాలయం,వంద పడకల హాస్పిటల్,రైతు బజార్ డెవలప్మెంట్,ఆర్డిఓ కార్యాలయం,సిఎం రోడ్డుతో పాటు పలు ప్రధాన రహదారుల విస్తరణ తో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది అని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నందిగామ అభివృద్ధి చేశామని అన్నారు. కానీ నేడు కూటమి నేతలు ప్రజామోదం లేకుండా వంద పడకల హాస్పిటల్ నిర్మించాలని చూడటం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేనని అన్నారు.

భారతీయ స్టేట్‌బ్యాంక్

వాగు సెంటర్ బ్రాంచి (20714), చిట్టి నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, సెల్: 99498 03643

బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరిననూ నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది.07-03-2025 శుక్రవారం సాయంత్రం 4 గం॥లకు బ్యాంకు ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు ది.07-03-2025 శుక్రవారం సా॥ 4 గం॥లోపు రూ.10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గానీ, నిలపుదల చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ మేనేజర్ గారికి సర్వాధికారము కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపడిన వారిపై కోర్టు ద్వారా చర్యతీసుకొనబడును.

క్ర సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు / చిరునామా	స్థూల బరువు గ్రాములలో గ్రాస్
1	40578783278/ OD	శ్రీ కె. ఫణీంద్ర, చిట్టినగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా	150.7
2	42342850923	శ్రీ కె. ఫణీంద్ర, చిట్టినగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా	237.9

తేది: 27-02-2025
ప్రదేశం: వాగు సెంటర్

సం/- **బ్రాంచి మేనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వాగు సెంటర్ బ్రాంచి, సెల్: 9949803643

విశాలాంధ్ర

ఎన్నికలను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మచిలీపట్నంలోని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్,హైనీ స్కూల్,హిందూ కాలేజీ, జైహింద్ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ఓటర్లకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా, ప్రతీ ఒక్కరు కేటాయించిన బూతుల్లో వారి ఓటుని సక్రమంగా వినియోగించుకునేలా కూటమి నాయకులు కృషి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శవాల దేవదత్, జనసేన అసెంబ్లీ ఇంచార్జి బండి రామకృష్ణ, కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మంత్రితోపాటు ఉన్నారు.

3నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో 2024-25 ఖరీఫ్ పంట కాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల మార్చి 3వ తేదీ నుంచి మూసివేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జీ.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో 2,36,803 మెట్రిక్ టన్నుల దిగుబడి ఇచ్చిందని, ఇందులో ప్రభుత్వం 1,13,500 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటికి 1,10,513.480 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఇంకా విక్రయించాల్సి ఉంటే తక్షణం సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.

తిరువూరులో 68శాతం నమోదు

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో గురువారం జరిగాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా సజావుగా ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగిసింది.తిరువూరు మండలంలో 2701 ఓటర్లు ఉండగా స్త్రీలు 1000 పురుషులు 1699, హిజ్రాలు 2ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు మొత్తం 1861 వినియోగించుకోవడం జరిగింది. ఓటింగ్ శాతం 68 గా నమోదయింది టీచర్స్, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు తదితర సంఘాల్లో ఉన్న పట్టభద్రులు అందరు ఓటు వినియోగించుకోవడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు కొలకపోడి శ్రీనివాసరావు ఎన్నికలు జరుగుతున్న బూతులు పరిశీలించటం జరిగింది.

అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పాటించాలి: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అగ్ని ప్రమాద నిరోధక చర్యలు కచ్చితంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. 58వ డివిజన్ అజిత్ సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ లోని కార్తికేయ హాస్పిటల్‌ను గురువారం సందర్శించిన ఆయన అగ్ని ప్రమాదక నిరోధక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరపాలక సంస్థ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాలంటే కచ్చితంగా అగ్ని ప్రమాదక నిరోధక చర్యలు పాటించాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఎస్టింగ్విషర్ ద్వారా అగ్నిను ఎలా ఆర్పుతారు, ప్రజల భయభ్రాంతులకు గురవకుండా వారిని అగ్ని నుండి ఎలా కాపాడుతారు వంటి అంశాలపై అక్కడున్న సిబ్బందితో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. హాస్పిటల్ మొత్తంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి అక్కడ ఉన్నాయని ప్రజలకు తెలిసేటట్టు దారిలో రేడియం స్టిక్కర్లు అమర్చాలని, హాస్పిటల్ మొత్తంలో సెట్ బ్యాక్‌లు సరిగా ఉన్నాయా లేదాని కమిషనర్ స్వయంగా హాస్పిటల్ మొత్తం తిరిగి పరిశీలించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు సత్యనారాయణ, సత్యకుమారి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు పాల్గొన్నారు.

డీసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డిసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. వీఎంసీ సర్కిల్-3 పరిధిలోని మహానాడు రోడ్డు చివర ఉన్న బళ్ళెంవారి వీధిలోని గుంట తిప్ప ఔట్‌పాల్ డ్రెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్లలో నిరంతరం డీసెల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తుండాలని, వర్షం పడిన రోడ్డుపైన నీరు నిలువ లేకుండా వర్షపు నీరు సైడ్ డ్రెయిన్లలో ప్రవాహం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు నిరంత పర్యవేక్షణలో మైనర్, మీడియం, మేజర్ డ్రెయిన్‌లను నిరంతరం డీసిల్టింగ్ చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాహనాలను, సిబ్బందిని పెంచి వర్షాకాలం రాక ముందే నగరంలో డీసిల్టింగ్ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్‌ఈలు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఇన్‌చార్జ్ సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, ఈఈ సామ్రాజ్యం పాల్గొన్నారు.

స్మశానవాటికలో మరమ్మతులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్మశాన వాటికలో నెలకొన్న మరమ్మతులను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. కండ్రిక జంక్షన్, ఇన్నర్ రింగ్రోడ్ వద్ద ఉన్న హిందు, ముస్లిం, క్రైస్తవుల స్మశాన వాటికలను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికలో కావాల్సిన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతమున్న సౌకర్యాల్లో మరమ్మ తులుంటే త్వరితగతిన పూర్తిచేసి పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకురావాలని ప్రజలకు అవసరమయిన మరుగుదొడ్లు, నీటి సరఫరా, షెడ్ ఏర్పాటు చేయాలని, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, ఎస్‌ఈ సత్యకుమారి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పేటలో 70.35 శాతం పోలింగ్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టభద్రుల ఎన్నికలలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొత్తం 70.37 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి మనోహర్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఎన్నికలలో జగ్గయ్యపేట పట్టణం మరియు మండలంలో 4350 మంది పట్టభద్రులు ఓట్లు ఉండగా 3061 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 1 8 3 5 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళలు1226 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగియడంతో పోలీస్ అధికారులతో పాటు అధికారులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రశాంతంగా పోలింగ్

విశాలాంధ్ర- గన్నవరం: గన్నవరంలో పోలింగ్ ప్రతంతంగా జరిగింది. గుంటూరు కృష్ణ జిల్లా పట్టభద్రాల ఎమ్మెల్సీ ఎన్నకాక లలో గన్నవరం 70శాతం ఓటింగు జరిగింది..ఎమ్మెల్సీ ఎన్నిక కె ఎల్ లక్షణరావు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్య పోటీ జరిగింది గన్నవరం సీపియం మద్దతుతో లక్షణరావుకు బారి ఓటింగ్ జరిగింది అలపాటి రాజేంద్ర ప్రసాద్ కె ఎల్ లక్ష్మణరావు మధ్య బెటింగ్ జరుగుతుంది ఇరు పార్టీల గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు నమ్మకం ఉంచారు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్రానికి, ప్రజలకుమంచి జరుగుతుందనే ఆశయంతోనే పట్టభద్రులు కూటమికి ప్రభుత్వనికి ఓట్లు వేశారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రావి టెక్స్‌టెల్ సమీపంలోని పాత టిడిపి కార్యాలయం వద్ద కూటమి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో 69 శాతం పైగా పోలింగ్ నమోదు కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వంపై పట్టబద్రులు నమ్మకం ఉంచారన్నారు. వైసీపీ ముసుగులో పోటీ చేస్తున్న లక్ష్మణరావుకు పరాభవం తప్పదన్నారు. ఆయనకు 20 శాతం ఓట్లు రావడం గగనమన్నారు. పట్టభద్రులందరూ ఏకపక్షంగా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతు తెలిపారన్నారు. అనతరం ఎన్నికల పరిశీలకులు ఏపీ గ్రంథాల య సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నూకాలమ్మను కూటమి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

యువతను జాగృతం చేయాలి: దోనేపూడి

విశాలాంధ్ర-విజయవాడ: వివిధ కళారూపాలు ద్వారా యువతను జాగృతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సూచించారు. జోశ్యభట్ల సుబ్బమ్మ భవన్‌లో ఎస్ ఎం ఆలీ అధ్యక్షతన దక్షిణమధ్య రైల్వే ప్రజా నాట్యమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలు ప్రవేటీకరణ వైపు పరుగెత్తుతున్నాయని వికసిత భారత్ పేరుతో రైల్వే సెక్టార్‌ను నీర్వీర్యం చేసి దిశగా మోడీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పంచభూతాలను కార్పొరేటర్లకు అప్పగిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ అని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. జిల్లా ప్రజా నాట్యమండలి ఇన్‌చార్జి లంకా దుర్గారావు మాట్లాడుతూ కళలు, కళారూపాలు వాస్తవికతను ప్రతిబింబించాలని, ఇటీవల కాలంలో వాస్తవికత మరుగున పడుతుందన్నారు. సమకాలీన ఇతి వృత్తాలను ప్రధాన అంశాలుగా తీసుకురావడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రైల్వేశాఖ కార్యదర్శి శాఖమూరి రంగరావు కార్యకలాపాలను ప్రవేశపెట్టారు.

నగరంలో సినీ హీరో సందీప్ కిషన్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడలో సినీహీరో సందీప్ కిషన్ సందడి చేశారు. తాను నటించిన మజాకా విజయవంతం అయిన సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మ వారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందచేశారు. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ తాను నటించిన 30 వ చిత్రమైన మజాకా చిత్రానికి థియేటర్ లో మంచి రెస్పాన్స్ వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు థియటర్ లో నవ్వుతు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారని చెప్పారు. సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు విజయవాడ వచ్చానని సందీప్ కిషన్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ప్రస్తుతం కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జై సన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న సినిమాలో నటిస్తున్నట్లు చెప్పారు.అలాగే నెట్ ఫ్లిక్స్ లో ఒక వెబ్ సిరీస్, అమెజాన్ లో ఫామిలీ మెన్ సీజన్ 3లో చేయబోతున్నట్లు పేర్కొన్నారు.

పట్టభద్రులు ఓటు అభివృద్ధి వైపు: మంత్రి

విశాలాంధ్ర-నందిగామ: వంద పడకల హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నికల కోడ్ ముగిగానే శంకుస్థాపన కార్యక్రమం మొదలు పెడతామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ముందుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళి పై స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి పక్షాన పట్టబద్ధులు నిలబడతారన్నారు. గత 8 నెలల పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై పట్టభద్రులు ఆరా తీస్తున్నారని దానికి తగ్గట్లుగానే నేడు జరుగుతున్న ఎన్నికలు కూటమికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించారు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని త్వరలోనే నందిగామలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారని ఎన్నికల కోడ్ వలన ప్రస్తుతం వాయిదా పడిందని కోడ్ అనంతరం వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం అభివృద్ధికి నాంది అని అన్నారు.